
RNI NO.TELTEL/2023/12249

# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in




సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 238 | పేజీలు : 08 | సోమవారం | 07-09-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.

# బీఆర్ఎస్ భేటీలో మహిపాల్‌రెడ్డి.. ఎర్రవల్లి సమావేశంలో అనూహ్య పరిణామం!



శాసనసభ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ వ్యూహాలకు పదును పెట్టింది. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు అస్త్రశస్త్రాలతో సిద్ధం కావాలని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు తమ శాసనసభ్యులకు దిశానిర్దేశం చేశారు. ఆదివారం సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ శాసనసభాపక్ష (బీఆర్ఎస్ఎల్పీ) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సమస్యలే అజెండాగా ప్రభుత్వాన్ని నిలదీయాలని, అసెంబ్లీని సమరానికి వేదికగా మార్చాలని ఆయన పిలుపునిచ్చారు.

**సీఎం భాషపై తీవ్ర అభ్యంతరం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాడుతున్న భాషపై కేసీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. "ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి బూతులు మాట్లాడుతుంటే, అలాంటి వ్యక్తితో మేం చర్చకు రావాలా? ఆయన భాష మార్చుకోవాలి. పాలన చేతకాకనే వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారు" అని కేసీఆర్ ఘాటుగా విమర్శించారు. అధికార పక్షం ఎన్ని వ్యక్తిగత విమర్శలు చేసినా, వాటిని పట్టించుకోవద్దని, ప్రజా సమస్యల నుంచి దృష్టి మరల్చే ప్రయత్నాలను తిప్పికొట్టాలని ఎమ్మెల్యేలకు సూచించారు. సభాపతి వైఖరి పక్షపాతంగా ఉంటే, దానిని కూడా సభలోనే ఎండగట్టాలని స్పష్టం చేశారు.

**ఇది 'తెలంగాణ ఫాలింగ్'**

కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై కేసీఆర్ నిప్పులు చెరిగారు. "ఇది తెలంగాణ రైజింగ్ కాదు, తెలంగాణ ఫాలింగ్. రాష్ట్రంలో మూడో తరగతి పాలన నడుస్తోంది. వంద రోజుల్లోనే ప్రజల ఆశలను వమ్ము చేశారు. తిరిగి అధికారంలోకి రాలేమని తెలిసి, రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుంటున్నారు" అని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా కృష్ణా, గోదావరి జలాల విషయంలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు.

**లక్ష మందితో ప్రాజెక్టుల సందర్శన**

కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కుట్ర పన్నుతోందని కేసీఆర్ ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని, కుట్రలను ప్రజల ముందు ఉంచేందుకు త్వరలోనే లక్ష మంది రైతులు, కార్యకర్తలతో కలిసి ఈ ప్రాజెక్టులను సందర్శిస్తామని ఆయన సంచలన ప్రకటన చేశారు. సుమారు 20 ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని అసెంబ్లీలో ఇరుకున పెట్టేందుకు బీఆర్ఎస్ పక్కా వ్యూహరచన చేసినట్లు తెలుస్తోంది.

**భేటీలో కాంగ్రెస్ ఎమ్మెల్యే**

ఈ సమావేశంలో ఒక అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఈ బీఆర్ఎస్ఎల్పీ భేటీకి హాజరుకావడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఆయన రాకతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు తెరలేచినట్లయింది.

## 2040 వరకు తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారం: మహేశ్ గౌడ్



తెలంగాణ ప్రజల ఆకాంక్షలైన నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తాము పోరాటాలు చేశామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. కేసీఆర్ రాజీనామా చేయాలంటూ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన మహాధర్నాలో మాట్లాడిన ఆయన, వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనకు, పదేళ్ల బీఆర్ఎస్ దుర్మార్గానికి మధ్య తేడాపై ఎక్కడైనా బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, బీఆర్ఎస్ నాయకులకు ఆ సవాల్‌ను స్వీకరించే ధైర్యం ఉందా? అని నిలదీశారు. గతంలో కేసీఆర్ చేసిన కొండంత అప్పులను మోస్తూనే తమ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని గుర్తుచేశారు. కేటీఆర్ కేవలం సోషల్ మీడియాకే పరిమితమై క్షణికానందం పొందుతున్నారని, ఆయన చదువుకున్నప్పటికీ సంస్కారం లేని రీతిలో ప్రవర్తిస్తున్నారని మహేశ్ గౌడ్ దుయ్యబట్టారు. తెలంగాణ సంస్కృతిని కాపాడుతూ గద్దర్, అందెశ్రీ, పూలే, సర్దార్ సర్వాయి పాపన్న వంటి మహనీయులను గౌరవించిన ఘనత కాంగ్రెస్‌దేనని తెలిపారు. కేసీఆర్ తన కొడుకు, అల్లుడి రాజకీయ ప్రయోజనాల కోసం ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని, అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడటంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. కేసీఆర్ చేతకాకపోతే రాజీనామా చేసి తప్పుకోవాలని హితవు పలికారు. రాష్ట్రాన్ని దశాబ్దాల పాటు ఏలే శక్తి కాంగ్రెస్‌కు ఉందని, తెలంగాణలో 2040 వరకు తమ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని తేల్చిచెప్పారు. తెలంగాణ మట్టిలో బీఆర్ఎస్ అనే మొక్క ఇప్పటికే వాడిపోయిందని, బీజేపీ అనే మొక్క అసలు మొలకెత్తనే మొలకెత్తదని ఆయన ఎద్దేవా చేశారు.

# డీజీపీని ఉద్దేశిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేసిన కవిత




తనపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కానిస్టేబుల్‌ను కేవలం సస్పెండ్ చేసి సరిపెట్టారంటూ తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను దూషిస్తే మూడేళ్ల జైలు శిక్ష పడే చట్టాలు ఉన్నప్పటికీ పోలీసు యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని, సదరు కానిస్టేబుల్‌పై కఠిన చర్యలు తీసుకోకపోతే అంతర్జాతీయ స్థాయిలో ఈ ప్రభుత్వ పరువు తీస్తానని హెచ్చరించారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కవిత, "డీజీపీ గారికి ఇద్దరు కోడళ్లు ఉన్నారు. వారిపై ఇలాగే కామెంట్లు చేస్తే ఊరుకుంటారా? నాలాంటి ప్రజాప్రతినిధికే రక్షణ లేకపోతే సాధారణ మహిళల పరిస్థితి ఏమిటి?" అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఈ డీజీపీ బాధ్యతలు స్వీకరించాకే క్రైమ్ రేటు పెరిగిందని, గంజాయి విక్రయాలపై సిగ్గుచేటు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు తెలంగాణ ఉద్యమకారుల కాళ్లు పట్టుకున్న రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక మూడేళ్ల పాలనలో వారిని పూర్తిగా విస్మరించారని కవిత ధ్వజమెత్తారు. ఉద్యమకారుల్లో ఉన్న నమ్మకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేసిందని, ఇక మిగిలింది ఆమరణ దీక్ష మాత్రమేనని స్పష్టం చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లోనే ఉద్యమకారుల సంక్షేమంపై స్పష్టమైన గడువుతో కూడిన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని తప్పుడు లెక్కలు చూపిన కాంగ్రెస్, ఇప్పుడు బీసీల కోసం ధర్నాలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

## ధర్నాలు మాని అసెంబ్లీకి రండి.. సమాధానం చెప్పేందుకు మేం సిద్ధం: శ్రీధర్‌బాబు



తెలంగాణలో ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకత్వం పూర్తిగా దిశానిర్దేశం కోల్పోయి పక్కదారి పడుతోందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విమర్శించారు. రోడ్లపై అనవసర ధర్నాలు, మీడియా ముందు మాట్లాడటం మాని నేరుగా అసెంబ్లీ సమావేశాలకు వచ్చి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తాము ప్రతీదానికీ సమాధానం చెబుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత జవాబుదారీతనంతో పనిచేస్తోందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నిలబెట్టుకుంటోందని ఆయన స్పష్టం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికీ కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారని, కానీ తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తోందని గుర్తుచేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళల ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని బీఆర్ఎస్, బీజేపీ నేతల కుటుంబ సభ్యులు కూడా వినియోగించుకోవడం లేదా? అని శ్రీధర్‌బాబు నిలదీశారు. బీఆర్ఎస్, బీజేపీలు కావాలనే కాంగ్రెస్‌పై విషం చిమ్ముతున్నాయని, ఈ దుష్ప్రచారాన్ని తెలంగాణ ప్రజలు తిప్పి కొడతారని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వయంగా అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనాలని హితవు పలికారు. రేవంత్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న కేటీఆర్, హరీశ్‌రావులు.. గతంలో వారి ప్రభుత్వ హయాంలో ఇవే హామీలపై కేసీఆర్‌ను ఎందుకు ప్రశ్నించలేకపోయారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా వైఖరి మార్చుకోకపోతే, భవిష్యత్తులోనూ వీధుల్లోనే మిగిలిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# హైదరాబాద్‌లో ట్రాన్స్‌జెండర్ల ఆగడాలపై డీజీపీ సీవీ ఆనంద్ సీరియస్




కొందరు ట్రాన్స్‌జెండర్లు శుభకార్యాల వద్ద బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్న ఘటనలపై తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి బెదిరింపులు, దోపిడీలను అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా మరోసారి ప్రత్యేక డ్రైవ్ (స్పెషల్ డ్రైవ్) చేపట్టాలని అన్ని కమిషనరేట్ల సీపీలను ఆదేశించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇటీవల హైదరాబాద్‌లోని చింతల్‌లో ఓ గృహప్రవేశ వేడుకలో ట్రాన్స్‌జెండర్లు రూ. 50,000 డిమాండ్ చేసిన ఘటన సోషల్ మీడియాలో వైరల్ అయిన నేపథ్యంలో డీజీపీ ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. సెప్టెంబర్ 4న చింతల్ ప్రాంతంలో ఓ కుటుంబం తమ నూతన గృహంలోకి ప్రవేశించేందుకు రాగా, కొందరు ట్రాన్స్‌జెండర్లు వారిని అడ్డుకున్నారు. ఇంట్లోకి వెళ్లాలంటే రూ. 50,000 ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు. అంత మొత్తం ఇచ్చుకోలేమని బాధితులు చెప్పినా వినకుండా అసభ్యంగా ప్రవర్తించి, శాపనార్థాలు పెట్టారని బాధితురాలు వీడియో ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వ్యాపించడంతో, ఇలాంటి వసూళ్ల దందాలపై కఠిన చర్యలు తీసుకోవాలని నెటిజన్లు పోలీసులను కోరారు. ఈ ఘటనపై స్పందించిన డీజీపీ సీవీ ఆనంద్, ఇటీవల కాలంలో ఇలాంటి ఫిర్యాదులు తన దృష్టికి వస్తున్నాయని అంగీకరించారు. తాను హైదరాబాద్ సీపీగా ఉన్నప్పుడు కూడా ఇలాంటి బెగ్గింగ్ రాకెట్లు, బలవంతపు వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి నియంత్రించినట్లు గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ అదే తరహా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అదే సమయంలో, ట్రాన్స్‌జెండర్ల జీవనోపాధికి తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని డీజీపీ ప్రస్తావించారు. ప్రభుత్వ చొరవతో ఎందరో ట్రాన్స్‌జెండర్లు ట్రాఫిక్ అసిస్టెంట్లుగా, ఇతర విభాగాల్లో ఉద్యోగాలు పొంది ఎలాంటి ఫిర్యాదులు లేకుండా మంచి పేరు తెచ్చుకుంటున్నారని ఆయన వివరించారు.

# ‘తెల్లకాగితం’ ఓ ఇన్నోసెంట్ లవ్‌స్టోరీ..కచ్చితంగా పెద్ద హిట్ అవుతుంది: దిల్ రాజు




హర్ష్ రోషన్, నక్షత్ర జంటగా నటిస్తున్న యూత్‌ఫుల్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్ ‘తెల్లకాగితం’. ఈ సినిమా టీజర్‌ను శనివారం హైదరాబాద్‌లో ఘనంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, ఇదొక స్వచ్ఛమైన, ఇన్నోసెంట్ లవ్‌స్టోరీ అని, కచ్చితంగా పెద్ద విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అక్టోబర్ 2న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.ఈ సందర్భంగా దిల్‌రాజు మాట్లాడుతూ, “తెలిసీ తెలియని వయసులో చేసే తప్పుల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. తెల్లకాగితంపై ఎర్ర మచ్చ పడితే ఎలా ఉంటుందనేదే ఈ సినిమా కాన్సెప్ట్. నేను ‘కొత్త బంగారు లోకం’ తీసినప్పుడు ఎలాంటి ఫీల్ కలిగిందో, 2000ల కాలం నాటి నేపథ్యంలో వీళ్లు అలాంటి ఓ ఇన్నోసెంట్ లవ్‌స్టోరీని రూపొందించారు. యూత్‌తో పాటు కుటుంబ ప్రేక్షకులకు కూడా కనెక్ట్ అవుతుంది” అని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న మరో ప్రముఖ దర్శకుడు బాబీ మాట్లాడుతూ, ఈ సినిమాలో బ్లాక్‌బస్టర్‌కు కావాల్సిన అన్ని అంశాలు, అనేక లేయర్స్ ఉన్నాయని ప్రశంసించారు. రచయిత, దర్శకుడు బీవీఎస్ రవి మాట్లాడుతూ, నిర్మాత కృష్ణ కొమ్మాలపాటి ప్రొడక్షన్‌ను, పబ్లిసిటీని పక్కాగా హ్యాండిల్ చేసి ముందుకు తీసుకెళ్లే పర్‌ఫెక్ట్ ప్రొడ్యూసర్ అని, ఆయన తీసిన ఈ సినిమా బాగా ఆడాలని ఆకాంక్షించారు.అరుణాచల క్రియేషన్స్ బ్యానర్‌పై కృష్ణ కొమ్మాలపాటి నిర్మిస్తున్న ఈ చిత్రంతో రమేష్ బండ్రెడ్డి దర్శకుడిగా, నక్షత్ర హీరోయిన్‌గా పరిచయం అవుతున్నారు. హీరో హర్ష్ రోషన్ మాట్లాడుతూ, ఇది కేవలం సినిమా కాదని, ఒక మంచి ఫీలింగ్ అని, ‘7+ బృందావన్ కాలనీ’, ‘ప్రేమిస్తే’ చిత్రాల కోవకు చెందిందని అన్నారు. ఈ సినిమాలో నటుడు అజయ్ ఒక కీలకమైన భావోద్వేగ పాత్రలో కనిపించనున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది. నందు సవిరిగాన కథ, స్క్రీన్‌ప్లే, మాటలు అందించిన ఈ చిత్రానికి కె.వి. గుహన్ సినిమాటోగ్రఫీ, విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు. ఈ టీజర్ లాంచ్ వేడుకలో పలువురు సినీ ప్రముఖులు పాల్గొని చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు

# అక్టోబర్ 7న చలో అమరావతి ఎమ్మార్పీఎస్ జాతీయ మహా సభను విజయవంతం చేద్దాం

**అసమానతలు లేని సమాజాన్ని నిర్మిద్దాం**

**ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జి బిర్రు మహేందర్ మాదిగ**

హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి నియోజకవర్గం భువనగిరి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల స్థాయి సమావేశం మండల ఇంచార్జీ సందేల శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ... పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు అక్టోబర్ 7 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి లో జరుగబోయే జాతీయ ఎంఆర్పిఎస్ ఎంఎస్పి నూతన మండల కమిటీ సదస్సును జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.అసమానతలు లేని సమాజ నిర్మాణకై ముందుకు నడువాలని అన్నారు.విశిష్ట అతిథిగా హాజరైన ఎంఆర్పిఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ దుబ్బ రామకృష్ణ మాదిగ మాట్లాడుతూ... పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు సామాజిక, ఆర్థిక అసమానతల పై భవిష్యత్ ఉద్యమం జరుగుతుంది అని సమాజం లో అందరిని కలిపి ఉద్యమాలకు సిద్ధం చేయాలని అన్నారు..అనంతరం ఎంఆర్పిఎస్, ఎంఎస్పీ, మాజీ అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి మాదిగ



ఎమ్మెసేఫ్ మండల కమిటి, పట్టణ కమిటీ ఎన్నిక జరిగింది.నూతన భువనగిరి ఎమ్మార్పియస్ ఎంఎస్పి మండల కమిటీ అధ్యక్షులుగా సురుపంగ కుమార్ మాదిగ , అధికార ప్రతినిధిగా గుండె శ్రీనివాస్ మాదిగ, ప్రధాన కార్యదర్శి ఈరపక బాలకృష్ణ మాదిగ, ఉపాధ్యక్షులుగా పల్లెపటి రాజలింగం మాదిగ,ఎంఎస్పీ భువనగిరి మండల కమిటీ అధ్యక్షులు గా కోట ఉపేందర్ మాదిగ,మాదిగ విద్యార్థి సమాఖ్య అధ్యక్షులుగా గాదె శ్రవణ్ కుమార్ మాదిగ లు జిల్లా కమిటీకి నరికడప మధు మాదిగ తదితరులు ఎన్నికయ్యారు.ఈకార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ఎంఆర్పిఎస్ మాజీ సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ సీనియర్ నాయకులు నరికడప నర్సింగ్ రాం మాదిగ అనంతరం సర్పంచ్ పల్లెపటి రాజలింగం మాదిగ, మాజీ సర్పంచ్ సురుపంగా అయిలయ్య మాదిగ, పల్లెర్ల బలస్వామి మాదిగ ఎంఆర్పిఎస్ పట్టణ అధ్యక్షుడు అందే సాయి మాదిగ ,నరికడప మధు మాదిగ ,మంద శివ మాదిగ , ఇంజ మహేష్ మాదిగ , కొండ్రపోల్ సురేష్ మాదిగ , వరుణ్,మహేందర్,బాబ్యా, మనీష్ తదితరులు పాల్గొన్నారు

## SPORTS

# నా ప్రత్యర్థులంతా పిరికివాళ్లే.. ఒలింపిక్ ఛాంపియన్ సంచలన వ్యాఖ్యలు




ఇంటర్నెట్ డెస్క్: ఒలింపిక్ ఛాంపియన్, నార్వే స్టార్ అథ్లెట్ జాకబ్ ఇంగెబ్రిస్టన్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. డైమండ్ లీగ్ ఫైనల్‌లో పురుషుల 1500 మీటర్ల రేసులో జాకబ్ నాలుగో స్థానంలో నిలిచాడు. ఆ ఓటమి తర్వాత అతడు ప్రత్యర్థుల రేసింగ్ వ్యూహాలపై తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. తాను పిరికివాళ్లతో పోటీ పడ్డానంటూ ఘాటుగా స్పందించాడు. ఈ పోరులో ఆస్ట్రేలియా అథ్లెట్ కామెరాన్ మైయర్స్ 3:30.14 టైమింగ్‌తో డైమండ్ లీగ్ టైటిల్ సాధించాడు. కెన్యాకు చెందిన ఫానుయెల్ కిప్‌కోగ్సెయి కేవలం 0.04 సెకన్ల తేడాతో రెండో స్థానంలో నిలిచాడు. అమెరికాకు చెందిన ఈతన్ స్ట్రాండ్ 3:30.50తో మూడో స్థానంలో ఉండగా.. జాకబ్ 3:30.52 టైమింగ్‌తో నాలుగో స్థానానికి పరిమితమయ్యాడు.‘నా ప్రత్యర్థులందరూ ఒకరి వెనుక ఒకరు వరుసలో పరిగెత్తుతూ దాక్కోవాలని అనుకున్నారు. నేను మాత్రం అలా దాక్కుని రేసులో పాల్గొనే వ్యక్తిని కాదు. పేస్‌మేకర్ సరిగ్గా వ్యవహరించలేదు. నన్ను వేవ్‌లైట్ నుంచి, నిర్ణయించిన వేగం నుంచి దూరం చేశాడు. నేను అలా పరిగెత్తాలని అసలు అనుకోలేదు. అమెరికా స్టార్ కోల్ హాకర్ రేసింగ్ వ్యూహం కూడా చెత్తగా ఉంది. ఫ్రెంచ్ పేస్‌మేకర్ స్థానంలో తన సొంత సహచరుడిని తీసుకొచ్చాడు. అతడు పేస్‌మేకర్‌ను అనుసరించడానికి ప్రయత్నిస్తున్నాడని అందరూ అనుకున్నారు. కానీ అది ఒక వ్యూహం. అతడు మనందరినీ మోసం చేశాడు. మిగతావాళ్ల వెనుక దాక్కుని పరిగెత్తాడు. ఈ రేసు, ఫలితం నన్ను తీవ్రంగా నిరాశపరిచాయి. నేను పిరికివాళ్లతో పోటీ పడ్డాను. అంతే! కామెరాన్ మాత్రమే నిజాయతీగా ఆడాడు. బాగా రేస్ చేశాడు. మిగతావాళ్లంతా ఓడిపోయిన వాళ్లలా కనిపించారు. అందులో నేనూ ఉన్నాను’ అని జాకబ్ వ్యాఖ్యానించాడు.

# బీసీసీఐకి ఐవోఏ షాక్.. సౌకర్యాలు నచ్చకపోతే సొంతంగా ఏర్పాటు చేసుకోండి!




స్పోర్ట్స్ డెస్క్: జపాన్ వేదికగా సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు ఆసియా క్రీడలు (ఆసియన్ గేమ్స్ 2026) జరగనున్న సంగతి తెలిసిందే. ఈ క్రీడల్లో వసతి సదుపాయాలు, క్రికెట్ మైదానంలోని పిచ్ నాణ్యతపై విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా ఆటగాళ్లు ఉండేందుకు చాలా చిన్న గదులను సిద్ధం చేసినట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే బీసీసీఐ భారత ఒలింపిక్ సంఘం(ఐవోఏ)కు ఓ విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. తమ ప్లేయర్ల కోసం ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని బీసీసీఐ చేసిన విజ్ఞప్తిని ఐవోఏ తిరస్కరించినట్లు తెలుస్తోంది.తమ ప్లేయర్ల కోసం ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని బీసీసీఐ చేసిన విజ్ఞప్తిని ఐవోఏ తిరస్కరించినట్లు తెలుస్తోంది. ప్రత్యేకంగా ఎవరికీ ఇలాంటి వసతి సదుపాయాలు కల్పించడం లేదని, క్రికెటర్లకైనా తమ నిబంధనలు ఒకేలా ఉంటాయని ఐవోఏ స్పష్టత ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే సొంతంగా క్రికెటర్లకు వసతి కల్పించే అవకాశం బీసీసీఐకి ఉందని ఐవోఏ సీఈవో రఘురామ్ అయ్యర్ చెప్పినట్లు కథనాలు వెల్లడించాయి.‘క్రికెటర్ల వసతి ఏర్పాట్ల గురించి బీసీసీఐ సీఈఓ హేమాంగ్ అమిన్ మమ్మల్ని సంప్రదించారు. మేమిద్దరం సుదీర్ఘమైన చర్చలు జరిపాం. ఆసియా క్రీడల్లో సదుపాయాలను అంచనా వేయడానికి జపాన్‌కు ఓ బృందాన్ని పంపించాలని క్రికెట్ బోర్డు భావించింది. ఐవోఏ కూడా అందుకు అంగీకరించింది. ఆ కమిటీ ఇచ్చిన నివేదికను బట్టి అక్కడి నిర్వాహకులు కల్పించిన సదుపాయాలను బీసీసీఐ వినియోగించుకుంటుందా? లేకపోతే స్వతహాగా ఏర్పాట్లు చేసుకుంటుందా? అనేది వారి ఇష్టం. సొంతంగా వసతి కల్పించుకుంటామంటే ఐవోఏకు అభ్యంతరం లేదు. ఐవోఏ మాత్రం ప్రత్యేకంగా ఎలాంటి సౌకర్యాలు కల్పించదు’ అని అయ్యర్ చెప్పినట్లు కథనాలు పేర్కొన్నాయి.

# పేదింటి కలకు సాకారం.. సొంతింటి సంతోషానికి చిరునామా 'ఇందిరమ్మ ఇల్లు': డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి

**అనేగుంటలో నూతన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు**

**సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి**

జహీరాబాద్, హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 06: పేదల సొంతింటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని, ఇందిరమ్మ ఇల్లు పేదవారి సంతోషానికి నిజమైన చిరునామా అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి పేర్కొన్నారు. జహీరాబాద్ మండలంలోని అనేగుంట గ్రామంలో లబ్ధిదారుడు నాగన్ గిరి నారాయణ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ఆదివారం ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గృహ ప్రవేశం చేసిన లబ్ధిదారుడి కుటుంబ సభ్యులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని, భవిష్యత్తులో మరింతమంది అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి లబ్ధి చేకూరుస్తామని హామీ ఇచ్చారు.



**కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:**
ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, అనేగుంట సర్పంచ్ నరేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి, జాఫర్, జావిద్, మాజీ ఎంపీటీసీ నాగిశెట్టి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, నరేష్ బబ్లూ, సీనియర్ నాయకులు మైనుద్దీన్ పటేల్, నర్సింహారెడ్డి, నర్సింహా యాదవ్, నర్సింహులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలనుకోవడం నేరమా?: అత్తాపురం మహేందర్ రెడ్డి

**అక్రమ నిర్బంధాలు, అరెస్టులతో పోరాటాలను ఆపలేరు.**

**కాంగ్రెస్ 'ప్రజాపాలన'పై బీజేపీ తీవ్ర స్థాయిలో ధ్వజం.**

షాద్‌నగర్, హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 06 : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో తలపెట్టిన 'తెలంగాణ విమోచన జైత్రయాత్ర'ను అడ్డుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గపు, అణచివేత చర్యలకు నిదర్శనమని బీజేపీ కొత్తూరు మండల అధ్యక్షుడు అత్తాపురం మహేందర్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. యాత్రలో పాల్గొనకుండా నాయకులను, కార్యకర్తలను ముందస్తుగా అక్రమ అరెస్టులు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా చేపడుతున్న కార్యక్రమాలను అడ్డుకోవడం సరికాదు. అరెస్టులు, నిర్బంధాలు, బెదిరింపులతో బీజేపీ పోరాటాన్ని ఎవరూ ఆపలేరు. ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న ప్రజాపాలన?" అని ప్రశ్నించారు. తెలంగాణ విమోచన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను నేటి తరానికి తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అలాంటి కార్యక్రమాలను అడ్డుకోవడం అంటే చరిత్రను చెరిపేసే ప్రయత్నం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎంతగా భయపెట్టాలని చూసినా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని, ప్రజల పక్షాన తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



# న్యూ బోయిన్‌పల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**సెప్టెంబర్ 11న స్వామివారికి 108 కలశాలతో అష్టోత్తర శత కలశాభిషేకం,**

**సామూహిక కుంకుమార్చన**

**పిల్లల కోసం 'స్వర్ణ అమృత ప్రాశన' తదుపరి తేదీల వెల్లడి**

**న్యూ బోయిన్‌పల్లి, హైదరాబాద్ పల్స్, సెప్టెంబర్ 06:**
శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్, న్యూ బోయిన్‌పల్లిలోని న్యూ సిటీ కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జన్మాష్టమి వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో రంగురంగుల పూలతో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై శ్రీకృష్ణుడి ఉత్సవ మూర్తిని వేంచేపు చేసి, అర్చకుల వేదమంత్రోచ్ఛారణల నడుమ విశేష పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని స్వామివారి సేవలో తరించారు.

రాబోయే ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు:
స్వర్ణ అమృత ప్రాశన:
16 సంవత్సరాల లోపు పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆలయ ఆధ్వర్యంలో ప్రతినెలా పుష్యమి నక్షత్రం రోజున నిర్వహించే ఆయుర్వేద సంప్రదాయ 'స్వర్ణ అమృత ప్రాశన' కార్యక్రమం ఇటీవల ఆగస్టు 12న విజయవంతంగా పూర్తయింది. కాగా, తదుపరి విడతలుగా సెప్టెంబర్ 8, అక్టోబర్ 5, నవంబర్ 1 మరియు 29, మరియు డిసెంబర్ 26 తేదీలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. పిల్లలకు స్వర్ణ ప్రాశన చేయించాలనుకునే భక్తులు ఆలయ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

**108 కలశాభిషేకం మరియు కుంకుమార్చన:**
శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా ఈ నెల 11-09-2026 న ఉదయం 9:00 గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామివారికి వైభవంగా 108 కలశాలతో అష్టోత్తర శత కలశాభిషేకం, అలాగే సాయంత్రం 7:00 గంటలకు సామూహిక కుంకుమార్చన పూజలు




నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ పవిత్రమైన విశేష పూజా కార్యక్రమాలలో భక్తులు, సద్గురు కృపాభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని ఆలయ కమిటీ 'హైదరాబాద్ పల్స్' ద్వారా విజ్ఞప్తి చేసింది.

# సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా నీలి ప్రకాష్‌కు 'మణిరత్న' అవార్డు

**రెండు దశాబ్దాలుగా సామాజిక సేవ.. 1,035 సేవా కార్యక్రమాలతో లక్షన్నర మందికి పైగా లబ్ధి**

**95 లక్షల వ్యయంతో విద్య, వైద్యం, ఉపాధి, అన్నదానం రంగాల్లో విస్తృత సేవలు**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 06, భద్రాద్రి కొత్తగూడెం :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలానికి చెందిన సామాజిక సేవకుడు నీలి ప్రకాష్‌కు 'మణిరత్న' అవార్డు లభించింది. నేతన్న టీవీ తొలి వార్షికోత్సవం సందర్భంగా హన్మకొండలోని ఎస్‌వీఎస్ క్యాంపస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. చర్ల గ్రామానికి చెందిన నీలి ప్రకాష్ గత రెండు దశాబ్దాలుగా సామాజిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 2004లో పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్‌గా సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం సింగ సముద్రం గ్రామాన్ని దత్తత తీసుకుని రహదారులు, విద్య, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేశారు. ఛత్తీస్‌గఢ్ నుంచి చర్ల మండల కేంద్రంలోని వారపు సంతకు వచ్చే ఆదివాసీల కోసం వరుసగా 176 వారాల పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి చెప్పులు, దుస్తులు, పాఠశాల విద్యార్థులకు పలకలు, పుస్తకాలు, పెన్నులు, నోటుపుస్తకాలు, పాఠశాల బ్యాగులు పంపిణీ చేశారు. ఆపదలో ఉన్న వారికి దాతల సహకారంతో ఆర్థిక సహాయం అందించడంతో పాటు మహిళల ఉపాధి కోసం కుట్టు యంత్రాల పంపిణీ, నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం, అనారోగ్యంతో బాధపడుతున్న



వారికి ఆసుపత్రి ఖర్చుల కోసం ఆర్థిక సాయం అందించారు. 2026 వరకు మొత్తం 1,035 సేవా కార్యక్రమాలు నిర్వహించి సుమారు రూ.95 లక్షలు ఖర్చు చేసినట్లు నీలి ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా లక్షన్నర మందికి పైగా లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు.

**ఇప్పటికే పలు పురస్కారాలు**
నీలి ప్రకాష్ సేవలకు గతంలోనూ పలు పురస్కారాలు లభించాయి. 2018లో లయన్స్ క్లబ్ గవర్నర్ చేతుల మీదుగా 'సేవా దర్పణ్' అవార్డు అందుకున్నారు. 2019లో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ప్రశంసలు పొందారు. 2022లో బహుజన సాహిత్య అకాడమీ, ఢిల్లీ నుంచి జాతీయ స్థాయి 'సేవా రత్న' అవార్డు అందుకున్నారు. 2024లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా 'సహాయ సేవక్' అవార్డు, గుడ్ సమార్టిన్ థియోలాజికల్ సెమినరీ అండ్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్, 'మనం ఫౌండేషన్ ఇంటర్నేషనల్' సంస్థ నుంచి జాతీయ ఉత్తమ సేవా 'నంది' అవార్డును అందుకున్నారు.



# వర్గల్ పంచాయతీకి 'వైకుంఠ రథం' బహూకరణ

**కీర్తిశేషులు తూంకుంట ఎల్లారెడ్డి జ్ఞాపకార్థం మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి ఉదారత**

**పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు**


**హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 6, సిద్దిపేట జిల్లా :**
గ్రామంలో అంతిమ యాత్రలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు వర్గల్ మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి ఉదారత చాటుకున్నారు. తన తండ్రి కీర్తిశేషులు తూంకుంట ఎల్లారెడ్డి జ్ఞాపకార్థం ఆయన వర్గల్ గ్రామపంచాయతీకి ఆదివారం ఒక వైకుంఠ రథాన్ని ఉచితంగా బహూకరించారు. ఈ వాహనాన్ని గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డికి నాయకుల సమక్షంలో అధికారికంగా అందజేశారు. గ్రామస్థుల కష్టాలను గుర్తించి, తన సొంత ఖర్చులతో వైకుంఠ రథాన్ని బహూకరించిన మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి కుటుంబాన్ని, వారి సామాజిక సేవను ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు అభినందించారు.

**పాల్గొన్న ముఖ్య నేతలు:**
ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, మాజీ జెడ్పీటీసీలు ప్రభు దాస్ గౌడ్, బాలు యాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్, మాజీ సర్పంచులు యాదగిరి గౌడ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు వార్డు సభ్యులు, స్థానిక నాయకులు యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, అరవింద్ రెడ్డి, పరశురాం, బన్నీ రాజ్, బాల్ రెడ్డి, వెంకట్ నర్సింహా రెడ్డి, భైరారెడ్డి, వెంకట్ రెడ్డి, రాంరెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించిన గౌడ సంఘం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని శ్రావణమాసం సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో కులదైవమైన శ్రీ సూరమాంబ సహిత కంఠమహేశ్వరుడు, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించి తమ మొక్కలను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో భైరి విజయలక్ష్మి, నిహారిక, హిమశ్రీ, కళ్యాణి, ప్రీతి, దూడల పోచమ్మ, ఉమా, సుజాత, రాధ, రేవతి, పార్వతి సాహితి, నలవాల సోమలింగం గౌడ్, దూడల నర్సింలు గౌడ్, భైరి విశ్వనాథం గౌడ్, పార్వతి రమేష్ గౌడ్, తదితరులు, పాల్గొన్నారు.



# దత్తగిరిలో ఎంపీ సురేష్ షెట్కర్ ప్రత్యేక పూజలు..!

**బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమాన్ని దర్శించుకున్న జహీరాబాద్ ఎంపీ**

**తీర్థప్రసాదాలు అందజేసి సన్మానించిన ఆశ్రమ పీఠాధిపతులు**

**ఝరాసంగం, సెప్టెంబర్ 06, హైదరాబాద్ పల్స్ న్యూస్:**
పవిత్ర శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ ఆదివారం బర్దీపూర్‌లోని శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమాన్ని సందర్శించారు. ఎంపీ రాక సందర్భంగా ఆశ్రమ రాజగోపురం వద్ద వైదిక పాఠశాల విద్యార్థులు పూర్ణకుంభంతో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆశ్రమ పీఠాధిపతులు అవధూత గిరి మహారాజ్, మహామండలేశ్వర్ డాక్టర్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ లతో కలిసి ఎంపీ జ్యోతిర్లింగాలకు ప్రత్యేక రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇష్టలింగ పూజ, మరకత లింగ పూజల్లో పాల్గొని దత్తాత్రేయ స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆశ్రమ పీఠాధిపతులు ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్‌ను శాలువాతో సన్మానించి, తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు తొసంగారు. ఈ కార్యక్రమంలో ఝరాసంగం, జహీరాబాద్ ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, ఆశ్రమ నిర్వాహకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను యువత ముందుకు తీసుకుపోవాలి

**అంబేద్కర్ విగ్రహం కేవలం శిల్పం కాదు..**

**సమానత్వం, స్వాభిమానం, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువలకు ప్రతీక**

**శ్రమశక్తి అవార్డు గ్రహీత డాక్టర్ చిలుకు స్వామి**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను యువత ముందుకు తీసుకుపోవాలని శ్రమ శక్తి అవార్డు గ్రహీత డాక్టర్ చిలుకు స్వామి అన్నారు సమాజానికి ఎప్పటికీ అంబేద్కరే మార్గదర్శి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో ఆదివారం ఆయన అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు గ్రామ చౌరస్తా వద్ద గ్రామ సర్పంచ్ విగ్రహ దాతలు రవికుమార్, కాంతారావులతో కలిసి భూమిపూజ చేశారు. అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు విజయ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డాక్టర్ చిలుకు స్వామి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ తన జీవితాన్ని సమానత్వం, సామాజిక న్యాయం, విద్య, మానవ హక్కుల కోసం అంకితం చేశారని తెలిపారు. ఎన్నో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూనే విద్యను ఆయుధంగా చేసుకుని దేశ ప్రజలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అంబేద్కర్ విగ్రహం కేవలం శిల్పం కాదని, సమానత్వం, స్వాభిమానం, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. నేటి యువత అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. "చదువుకోండి.. సంఘటితంగా ఉండండి.. ఉద్యమించండి" అనే అంబేద్కర్ సందేశం నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమని అన్నారు. విగ్రహ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలో పూర్తి చేసి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలపాలని ఆకాంక్షించారు. విగ్రహ నిర్మాణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరిస్తున్న దాతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, యువతను డాక్టర్ చిలుకు స్వామి అభినందించారు. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏసిరెడ్డి మంజుల మహేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ సాయి నాయక్, వార్డు సభ్యులు ఎర్ర మహేష్, ఆలేటి నాగార్జున, నరేష్ నాయక్, బైరపాక నవనీత, మరియు గ్రామ పెద్దలు మద్దూరి కాంతారావు, ముత్యాల జాన్, బైరపాక ఇసాక్, ఎర్ర జాన్సన్, బాల్నే మధు, మిట్ట శంకరయ్య, ఆలేటి లక్ష్మీనారాయణ, కిష్టయ్య, మైదానం రంగయ్య, చెక్కిళ్ళ మోహన్, భీమగాని భాస్కర్, భీమగాని రమేష్, మిట్ట శేఖర్, రాహుల్, నరేష్ సురేష్, శ్రీకాంత్, రాము, చంద్రశేఖర్, కళ్యాణ్, పాల్ రవి నాయక్, రాజు నాయక్, అరుణ్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి: కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**ప్రజా పాలనలో కాంగ్రెస్ ఔన్నత్యం.. బీఆర్ఎస్ పాలన అంతా వైఫల్యం**

**ఇందిరాపార్క్ మహాధర్నాకు పికెట్ క్యాంప్ కార్యాలయం నుండి ఎమ్మెల్యే భారీ ర్యాలీ**

**పికెట్, హైదరాబాద్ పల్స్, సెప్టెంబర్ 06:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రజా పాలన' ద్వారా సాధించిన సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రజలకు వివరిస్తూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద మహా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే శ్రీగణేష్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పికెట్‌లోని తన క్యాంపు కార్యాలయం నుండి భారీ ర్యాలీగా బయలుదేరి హాజరయ్యారు. ర్యాలీ ప్రారంభానికి ముందు క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే శ్రీగణేష్ మీడియాతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే కేసీఆర్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కేసీఆర్ వెంటనే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య వ్యాఖ్యలు:**

**కేసీఆర్ బాధ్యతారాహిత్యం:** "ఎమ్మెల్యేగా నెలకు జీతం తీసుకుంటూ అసెంబ్లీకి హాజరుకాకపోవడం, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండకపోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. ప్రతిపక్ష నేతగా ప్రజా సమస్యలను అసెంబ్లీ వేదికగా ప్రస్తావించాల్సిన బాధ్యతను కేసీఆర్ పూర్తిగా విస్మరించారు. ప్రజలకు అందుబాటులో లేనప్పుడు ఇంకా ఆ పదవిలో కొనసాగడం ఎందుకు?" అని ప్రశ్నించారు.

**ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500 కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, రైతు సంక్షేమ పథకాలతో పాటు విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని వివరించారు.

మహా ధర్నా ఉద్దేశం:లి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా సంక్షేమ ఫలాలను ఇంటింటికీ తీసుకెళ్లడంతో పాటు, గత బీఆర్ఎస్ పాలనలోని అక్రమాలు, వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టడానికే ఈ మహా ధర్నా చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# కృష్ణ బృందావన్ కాలనీ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రవీణ్‌రెడ్డి ప్యానెల్ ఘన విజయం

**53 ఓట్ల మెజారిటీతో విజయం సాధించిన ప్రవీణ్‌రెడ్డి వర్గం**

**అధ్యక్షుడిగా ప్రవీణ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఉదయ్‌రెడ్డి ఎన్నిక**

**అమీన్‌పూర్, హైదరాబాద్ పల్స్ న్యూస్, – సెప్టెంబర్ 06:**


అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని కృష్ణ బృందావన్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రవీణ్‌రెడ్డి ప్యానెల్ ఘన విజయం సాధించింది. హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికల్లో కాలనీవాసులు ప్రవీణ్‌రెడ్డి ప్యానెల్ వైపే మొగ్గు చూపారు. మొత్తం 307 ఓట్లు పోలవగా, విజేతగా నిలిచిన ప్రవీణ్‌రెడ్డి ప్యానెల్‌కు 180 ఓట్లు దక్కాయి. దీంతో ప్రత్యర్థి



ప్యానెల్‌పై 53 ఓట్ల స్పష్టమైన మెజారిటీతో ప్రవీణ్‌రెడ్డి వర్గం పూర్తి విజయాన్ని సొంతం చేసుకుంది.

**నూతన కార్యవర్గ సభ్యులు:**

అధ్యక్షుడు: ప్రవీణ్‌రెడ్డి
ఉపాధ్యక్షుడు: శరత్
ప్రధాన కార్యదర్శి: ఉదయ్‌రెడ్డి
జాయింట్ సెక్రటరీ: యోగేందర్‌రెడ్డి
కోశాధికారి (ట్రెజరర్): త్రినాథ్‌బాబు
ఆర్గనైజింగ్ సెక్రటరీ: రేవంత్.




ఈ సందర్భంగా ఘన విజయం సాధించిన నూతన కార్యవర్గానికి కాలనీ వాసులు, పెద్దలు ఘనంగా అభినందనలు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో గెలిపించిన కాలనీవాసులందరికీ ధన్యవాదాలు తెలిపారు. కాలనీలో మౌలిక వసతుల కల్పన, సమగ్ర అభివృద్ధి మరియు స్థానిక సమస్యల పరిష్కారానికి అందరినీ కలుపుకొని సమష్టిగా కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం


**హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యారంగానికి అంకితభావంతో సేవలందిస్తున్న 10 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి, జ్ఞాపికలు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ అధ్యక్షులు ఎంఏ రహీమ్ అధ్యక్షత వహించారు. సన్మానించబడిన ఉత్తమ ఉపాధ్యాయులు బుస్సా రమేష్, అలీ, చంద్రయ్య, లక్ష్మీనారాయణ, రజనీకాంత్, కృష్ణ, ఉపేందర్ రావ్, శ్రీదేవి, రాజు, శంకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులు, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి సన్మానించడం ద్వారా విద్యారంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులు, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి సన్మానించడం ద్వారా విద్యారంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ నాయకులు డా. యెంపల్ల బుచ్చిరెడ్డి -- చైర్మన్, మెంబర్‌షిప్, కాకతీయ రీజియన్, గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి -- చైర్మన్, సోషల్ మీడియా, కాకతీయ రీజియన్, కార్యదర్శి బద్దం శ్రీనివాస్ రెడ్డి, పాస్ట్ ప్రెసిడెంట్లు దిడ్డి బాలాజీ, జిల్లాల కొండల్ రెడ్డి, సభ్యులు ఎం.డి. హనీఫ్ మేమన్, కోశాధికారి కొంతం పద్మారెడ్డి, సీనియర్ సభ్యులు శ్రీ గుమ్ముల మల్లేశం, సిద్దిరాములు, గూడూరు బాల్‌రెడ్డి, ఎస్.పీ. ఉపేందర్ రావు, శ్రీ నాగం కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రత్యేక భేటీ



**పటాన్‌చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 06:** ఎర్రవల్లిలో ఆదివారం భారత రాష్ట్ర సమితి శాసనసభా పక్ష సమావేశం జరిగింది. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కేసీఆర్‌తో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పార్టీ కార్యక్రమాలను కేసీఆర్‌కు వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పటాన్‌చెరు నియోజకవర్గాన్ని అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దామని తెలిపారు. గత రెండున్నరేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు మందగించాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన 22ఏ నిషేధిత జాబితా కారణంగా పటాన్‌చెరు నియోజకవర్గంలోని 50 వేలకుపైగా ఎకరాల భూములు నిషేధిత జాబితాలో చేరాయని తెలిపారు. ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి, బాధిత ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని కేసీఆర్‌ను కోరినట్లు వెల్లడించారు. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ తిరిగి రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.



## దుర్గామాత ఆలయానికి సీసీ కెమెరాల భద్రత

**భక్తులు, స్థానికుల రక్షణకు ప్రత్యేక నిఘా.. పోలీసుల సమక్షంలో ప్రారంభం**

**అనుమానాస్పద కదలికలు, అవాంఛనీయ ఘటనలపై నిరంతర నిఘా**



**సెప్టెంబర్ 06, సూరారం (హైదరాబాద్ పల్స్ ప్రతినిధి):** శివాలయ నగర్‌లోని శ్రీ దుర్గామాత ఆలయంలో భక్తులు, స్థానికుల భద్రత కోసం సీసీ కెమెరాల నిఘా అందుబాటులోకి వచ్చింది. 293వ జీహెచ్‌ఎంసీ సూరారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి. శ్రీశైలం యాదవ్ అందజేసిన సీసీ కెమెరాలను సీఐ బాలరాజు, ఎస్ఐ రాజు సమక్షంలో ప్రారంభించారు. ఆలయ పరిసరాల్లో నిరంతరం నిఘా ఉండటంతో అనుమానాస్పద కదలికలను గుర్తించడంతో పాటు అవాంఛనీయ ఘటనలను అరికట్టేందుకు కెమెరాలు దోహదపడతాయని పోలీసు అధికారులు తెలిపారు. ప్రజా భద్రత కోసం తన వంతు సహకారం కొనసాగిస్తానని శ్రీశైలం యాదవ్ పేర్కొన్నారు. ఆలయానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంపై ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు వెంకటేష్ గౌడ్, మణి, నాగరాజు, శ్రీను, సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను
హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక
"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్
- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413
www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad

## కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల ప్రజా పాలన సంబరాలు

**నర్సింహులపేటలో భారీ బైక్ ర్యాలీ.. పాల్గొన్న ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్**

**ప్రతి పథకం అర్హులైన వారికి పారదర్శకంగా అందుతోంది: రాంచందర్ నాయక్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 06, నర్సింహులపేట:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజా పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా నర్సింహులపేట మండలంలో ఆదివారం ప్రజా సంక్షేమ దినోత్సవాలను నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొబ్బ సోమిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా భారీ బైక్ ర్యాలీ చేపట్టారు.ముందుగా వేదిక వద్ద ప్రజా పాలన సంబరాలను నిర్వహించారు. అనంతరం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాంచందర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ నేరుగా చేరుతోందన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొబ్బ సోమిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బాబురావు, సర్పంచ్ యాకయ్య, మాజీ మండల అధ్యక్షుడు జీనుకల రమేష్, ఆలయ చైర్మన్ విజయ్ పాల్‌రెడ్డి, నాయకులు దస్రు, రాజశేఖర్‌తో పాటు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బసంతపురంలో అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండలం బసంతపురం గ్రామంలో సర్పంచ్ మెండు రత్నమాల సత్తి రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ తల్లి, గడిమైసమ్మ తల్లి మరియు దుర్గమ్మ తల్లికి బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, రైతులు వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు.ఎఅమ్మవారి ఆశీస్సులతో బసంతపురం గ్రామం సుఖసంతోషాలతో, పాడిపంటలతో కళకళలాడాలని కోరుకున్నారుఈ కార్యక్రమంలో సర్పంచ్ మెండు రత్నమాల సతిరెడ్డి, ఉప సర్పంచ్ గుల్లపల్లి రాజుగౌడ్, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు మెండు మధుసూదన్ రెడ్డి, గుల్లపల్లి స్వామి గౌడ్, గుల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, వడ్లకొండ నర్సయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అమ్మవారి ఆశీస్సులతో బసంతపురం గ్రామం సుఖసంతోషాలతో, పాడిపంటలతో కళకళలాడాలని కోరుకున్నారు

## అమ్మవారి ఫలహారం బండిని ప్రారంభించిన మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలో బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బోనాల పండుగలో భాగంగా గ్రామ మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి తన స్వగృహం నుంచి అమ్మవారి ఫలహారం బండిని ఘనంగా ప్రారంభించి ఊరేగింపు నిర్వహించారు.పోతురాజుల వీరంగం, డప్పు చప్పుళ్ల నడుమ ఫలహారం బండి ఊరేగింపు ఉత్సాహభరితంగా కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని డప్పు చప్పుళ్లకు అనుగుణంగా చిందులు వేస్తూ ఆనందోత్సాహాలతో బోనాల వేడుకలను నిర్వహించారు.అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, మహిళలు, యువత, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



# పటాన్‌చెరులో ఘనంగా '3కె రన్'.. పిలుపునిచ్చిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**ఎండీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'పొల్యూషన్ ఫ్రీ పటాన్‌చెరు - సీజన్-2 (రన్ ఫర్ నేచర్)'**

**జెండా ఊపి రన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి.**

**పటాన్‌చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 06 :**

భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. కాలుష్య రహిత పటాన్‌చెరు నిర్మాణానికి ప్రజలు, యువత, స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎండీఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డులో ఆదివారం ఉదయం "3కె రన్ -- పొల్యూషన్ ఫ్రీ పటాన్‌చెరు సీజన్-2 - రన్ ఫర్ నేచర్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి 3కె రన్‌ను లాంఛనంగా ప్రారంభించారు.

**ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రసంగంలోని ముఖ్య అంశాలు:**



ప్రతి ఒక్కరి బాధ్యత: పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వానికో లేదా ఏదో ఒక సంస్థకో పరిమితమైన బాధ్యత కాదని, ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు.

**మొక్కల పెంపకం – ప్లాస్టిక్ నిషేధం:**

పారిశ్రామికంగా, రియల్ ఎస్టేట్‌పరంగా వేగంగా విస్తరిస్తున్న పటాన్‌చెరులో కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని సూచించారు.

**యువత ముందంజ వేయాలి:**

"మన తర్వాతి తరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత మనపై ఉంది. ఈ పర్యావరణ చైతన్య ఉద్యమంలో యువత



ముందుండాలి" అని పిలుపునిచ్చారు.ఎండీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పర్యావరణంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇలాంటి సద్విషయ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ 3కె రన్‌లో యువత, విద్యార్థులు, పర్యావరణ ప్రేమికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా పరుగులు తీశారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:**

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ జైపాల్, గూడెం మధుసూదన్ రెడ్డి, ఎండీఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ పృథ్వీరాజ్‌లతో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువత మరియు విద్యార్థులు భారీగా పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో ప్రభుత్వ భూములకు రక్షణ ఏదీ?

**కుత్బుల్లాపూర్‌లో ఆక్రమణల ఆరోపణలు.. అధికారుల తక్షణ జోక్యానికి డిమాండ్**

**రాజీవ్ గృహకల్ప భూములపై వివాదం..**

**రికార్డులు పరిశీలించి వాస్తవాలు తేల్చాలని స్థానికుల విజ్ఞప్తి**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 06 (హైదరాబాద్ పల్స్ న్యూస్):**

కుత్బుల్లాపూర్ మండలం పేట్‌బషీరాబాద్ గ్రామ పరిధిలోని 25/1 రంగారెడ్డి బండ ప్రాంతంలో రాజీవ్ గృహకల్పకు కేటాయించిన ప్రభుత్వ భూముల విషయంలో ఆక్రమణల ఆరోపణలు వెలువడుతున్నాయి. సుమారు ఐదు ప్లాట్లకు సంబంధించిన దాదాపు 500 గజాల స్థలం ఆక్రమణకు గురవుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ భూమి ప్రస్తుత మార్కెట్ విలువ గజానికి రూ.లక్షకు పైగా ఉంటుందని స్థానికుల అంచనా.ఇదే ప్రాంతానికి సమీపంలో సుమారు 1,000 గజాల వాణిజ్య స్థలంలో ఆనంద్ అనే వ్యక్తి రాత్రికి రాత్రే చిన్నపాటి షెడ్ నిర్మించి స్థలాన్ని



ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారాల్లో కొంతమంది రాజకీయ నాయకులు లేదా వారి అనుచరుల అండదండలు ఉన్నాయనే ప్రచారం స్థానికంగా జరుగుతున్నప్పటికీ, ఈ అంశాలపై అధికారిక నిర్ధారణ రావాల్సి ఉంది.ప్రభుత్వ భూముల పరిరక్షణలో భాగంగా జీహెచ్ఎంసీ, రెవెన్యూ, హౌసింగ్ బోర్డు ఉన్నతాధికారులు వెంటనే స్థలాన్ని పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు.

భూమి హద్దులను నిర్ధారించడంతో పాటు పహాణి, సర్వే, ఇతర రెవెన్యూ రికార్డులను పరిశీలించాలని, అనుమతులు లేకుండా నిర్మించిన షెడ్లు ఉంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రభుత్వ భూమి ఆక్రమణ జరిగినట్లు నిర్ధారణ అయితే వెంటనే తొలగించి భూమిని పరిరక్షించాలని, ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తి కావడంతో వాటి పరిరక్షణలో నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని వారు పేర్కొన్నారు.ఖ



## ఆటో కార్మికుల బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు రేవంత్‌రెడ్డి?

**ఏడాదికి రూ.12 వేల హామీ ఏమైంది?.. ఒక్కో కార్మికుడికి రూ.36 వేల బకాయి వెంటనే చెల్లించాలి: నరేందర్‌రెడ్డి**

**సుచిత్ర నుంచి జీడిమెట్ల వరకు భారీ ఆటో ర్యాలీ.. ఉత్తర హైదరాబాద్‌కు మెట్రో మంజూరు చేయాలని డిమాండ్**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 06 (హైదరాబాద్ పల్స్ న్యూస్):**

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పాలనపై నిరసనల్లో భాగంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్‌లో ఆటో కార్మికులతో కలిసి భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు చేపట్టిన వారం రోజుల



నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఐదో రోజు సుచిత్ర చౌరస్తా నుంచి జీడిమెట్ల గాంధీ విగ్రహం వరకు ర్యాలీ సాగింది.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు వీరారెడ్డి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రతి ఆటో కార్మికుడికి సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అయితే హామీ అమలు కాలేదని విమర్శించారు. మూడు సంవత్సరాల బకాయిగా ఒక్కో ఆటో కార్మికుడికి రూ.36 వేలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.హైదరాబాద్‌లో రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాల నిర్వహణలో ప్రభుత్వం విఫలమైందని నరేందర్‌రెడ్డి ఆరోపించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఉత్తర హైదరాబాద్ ప్రాంతానికి మెట్రో రైలు మార్గాన్ని మంజూరు చేయాలని కోరారు.ఉత్తర హైదరాబాద్ ప్రజల మౌలిక వసతులు, రవాణా సమస్యలను పరిష్కరించకుండా ఫోర్త్ సిటీపై అధిక దృష్టి పెట్టడం సరికాదని ఆయన పేర్కొన్నారు. స్థానిక సమస్యలకు ప్రభుత్వం తక్షణ పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, స్థానిక సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ లాజనెస్ ప్రసన్న బాబు 51వ జన్మదిన వేడుకలు

**పేదలకు దుప్పట్లు, చీరల పంపిణీ**

**సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉంది: తిరుమలాదేవి**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 06, కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ భగత్‌సింగ్‌నగర్‌లోని తిరుమలాదేవి గృహంలో ఆల్ ఇండియా ట్రూ క్రిస్టియన్ కౌన్సిల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బీఓయూ జాయింట్ డైరెక్టర్, డాక్టర్ ప్రొఫెసర్ లాజనెస్ ప్రసన్న బాబు 51వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు తిరుమలాదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.జన్మదిన వేడుకలను పురస్కరించుకుని తిరుమలాదేవి పేదలకు దుప్పట్లు, చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యేసుక్రీస్తు చూపిన ప్రేమ, ఆయన బోధనలు, జైశాలి సుందర్‌రావు స్ఫూర్తితో



సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలు, అవసరంలో ఉన్నవారికి సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.సమాజంలోని పేదలు, నిరుపేదలకు అండగా నిలిచేందుకు భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.కార్యక్రమరో ఆల్ ఇండియా ట్రూ క్రిస్టియన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు, ట్రస్ట్ సభ్యులు తిరుమలాదేవి, వెంకట్, అశోక్, మహేష్, అప్పారావు, ప్రసాద్, వాసవి, శాంతి, సుమతి, రాజలక్ష్మి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు

# హ్యాపీ మీడోస్ ప్లే స్కూల్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : భువనగిరి, ఉపాధ్యాయుల సేవలను, వారి త్యాగాలను స్మరించుకుంటూ ప్రెసిడెన్సీ గ్రూప్ అఫ్ స్కూల్స్ , అకాడమిక్ హేఈష్ఫ్ట్ స్కూల్ మరియు హ్యాపీ మీడోస్ ప్లే స్కూల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను భువనగిరి విద్యానగర్‌లోని హ్యాపీ మీడోస్ ప్లే స్కూల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులు సెల్ఫ్ గవర్నమెంట్ డే " కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయుల పాత్రలను స్వయంగా పోషిస్తూ తరగతులను నిర్వహించడం, పాఠాలు బోధించడం ద్వారా ఉపాధ్యాయుల బాధ్యతలు, కర్తవ్యాలు మరియు వారు ఎదుర్కొనే సవాళ్లను ప్రత్యక్షంగా అనుభవించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయుల పాత్రను పోషించడం తమ జీవితంలో ఎన్నటికీ మరచిపోలేని అనుభూతి అని విద్యార్థులు పేర్కొన్నారు.అలాగే ప్రతి పాఠశాలలో తమ ఉపాధ్యాయులతో పాటు ఆయాలు, డ్రైవర్లు, వాచ్‌మెన్లు, పారిశుద్ధ్య సిబ్బంది తదితర సబ్‌స్టాఫ్ సభ్యులను కూడా విద్యార్థులు ఘనంగా సత్కరించారు. పాఠశాల అభివృద్ధి మరియు విద్యార్థుల సంక్షేమంలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో విలువైనదని ఈ సందర్భంగా విద్యార్థులు తెలిపారు.విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, "ఒక విద్యార్థి జీవితాన్ని సరైన మార్గంలో తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుడి పాత్ర ఎంతో అమూల్యమైనది. ఉపాధ్యాయులు అందించే జ్ఞానం, విలువలు మరియు మార్గదర్శకత్వం మా భవిష్యత్తుకు పునాది" అని పేర్కొన్నారు. తమ ఉపాధ్యాయుల పాత్రను పోషించే అరుదైన అవకాశాన్ని కల్పించినందుకు పాఠశాల చైర్‌పర్సన్ తీగల జయలక్ష్మి కి విద్యార్థులు




కృతజ్ఞతలు తెలిపారు.

**కేంద్ర కార్యాలయంలో సిబ్బందికి సత్కారం**

పాఠశాల సమయాలు ముగిసిన అనంతరం నాలుగు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందిని హ్యాపీ మీడోస్ ప్లే స్కూల్ , విద్యానగర్, భువనగిరిలోని కేంద్ర కార్యాలయానికి ఆహ్వానించి ప్రత్యేకంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలల చైర్‌పర్సన్ తీగల జయలక్ష్మి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు మరియు సిబ్బందిని ఘనంగా సత్కరించి, కృతజ్ఞతకు గుర్తుగా బహుమతులను అందజేశారు. పాఠశాలల అభివృద్ధిలో ఉపాధ్యాయులు మరియు ప్రతి సిబ్బంది అందిస్తున్న సేవలను ఆమె అభినందించారు.ఈ కార్యక్రమానికి ప్రెసిడెన్సీ గ్రూప్ అఫ్ స్కూల్స్ వ్యవస్థాపకులు బాలాజీ మరియు ప్రముఖ విద్యావేత్త, న్యాయవాది రహీం ప్రత్యేక అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వారు ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత గొప్పదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ తీగల జయలక్ష్మి మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది అందరూ ఒక కుటుంబంలా కలిసి పనిచేస్తున్నారని, వారి కృషి మరియు అంకితభావమే విద్యార్థుల విజయానికి ప్రధాన బలమని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను మాత్రమే కాకుండా మంచి విలువలు, క్రమశిక్షణ, మానవత్వం మరియు జీవితాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని అందించాలని ఆకాంక్షించారు.ఉపాధ్యాయులందరికీ హృదయపూర్వక ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు.

# ఉత్తమ ఉపాధ్యాయులుగా స్వరూప, శ్రీలత, భవాని

**రెండు దశాబ్దాల సేవకు గుర్తింపు.. బోధనా ప్రతిభకు పురస్కారం**

**అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులను సత్కరించడం అభినందనీయం**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 06, మహబూబాబాద్ ప్రతినిధి:**
మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలోని అక్షర ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ బోధనా రంగంలో ప్రతిభ కనబరుస్తున్న ఉపాధ్యాయులను ఈ సందర్భంగా గుర్తించి సత్కరించారు.డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామంలోని లిటిల్ మైండ్స్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు స్వరూప, శ్రీలత, భవాని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షుడు మధుసూదన్ చేతుల మీదుగా వారికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అందజేశారు.విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించడం అభినందనీయమని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పురస్కారాలు అందుకున్న స్వరూప, శ్రీలత, భవానిలను లిటిల్ మైండ్స్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ గోగుల మల్సూర్, కరస్పాండెంట్ మహేశ్వరి ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయుల కృషికి లభించిన ఈ గుర్తింపు పాఠశాలకు, విద్యార్థులకు గర్వకారణమని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో



విద్యార్థుల విద్యాభివృద్ధి, భవిష్యత్ అభ్యున్నతికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.

# గ్రామ పంచాయతీ సిబ్బందికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

**ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలి: దారవత్ రామారావు**

**ప్రమాదంలో మృతిచెందిన సిబ్బంది కుటుంబాలకు రూ.10 లక్షల సాయం..**

**అర్హత ఉన్న ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 06, ఖమ్మం రూరల్:**
గ్రామాల అభివృద్ధి, పారిశుధ్యం, ప్రజలకు అవసరమైన సేవలను నిరంతరం అందిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఖమ్మం రూరల్ మండలం కాసిరాజుగూడెం గ్రామ పంచాయతీ కారోబార్ దారవత్ రామారావు కోరారు.గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ప్రస్తుతం అందుతున్న వేతనాలు కుటుంబాలను పోషించేందుకు సరిపోవడం లేదని ఆయన పేర్కొన్నారు. సిబ్బందికి కనీస నెలవారీ వేతనం రూ.26 వేలు చెల్లించడంతో పాటు, వారి సేవలను గుర్తించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాల్లో బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించడంతో పాటు, కుటుంబంలో అర్హత ఉన్న ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామాల్లో విధులు నిర్వహించే సిబ్బంది ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని రక్షణ దుస్తులు, మాస్కులు, షూస్ తదితర భద్రతా సామగ్రిని ప్రభుత్వం క్రమం తప్పకుండా ఉచితంగా అందించాలని కోరారు. ముఖ్యంగా పారిశుధ్య పనులు, ఇతర ప్రమాదకర విధుల్లో పనిచేసే వారికి ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రతి నెల 1వ తేదీన సిబ్బంది ఖాతాల్లో జీతాలు జమ అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రామారావు కోరారు. గ్రామ పంచాయతీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి తక్షణమే పరిష్కార మార్గాలు చూపాలని విజ్ఞప్తి చేశారు.

# ములకలపల్లిలో ఘనంగా ముత్యాలమ్మ తల్లి బోనాలు

**కుటుంబ సమేతంగా తరలివచ్చిన భక్తులు.. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు**

**ములకలపల్లి, సెప్టెంబర్ 06 (హైదరాబాద్ పల్స్ న్యూస్):**
మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి నెత్తిన బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామస్థులు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని, గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించారు.బోనాల సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.





# కేసీఆర్ రాజీనామా చేయాలి

**ఇంద్రాపార్క్ వద్ద ధర్నా.. కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకుల నిరసన**

**ప్రజా సమస్యలపై బాధ్యత వహించాలి.. కేసీఆర్‌పై కాంగ్రెస్ నాయకుల విమర్శలు**




**హైదరాబాద్, సెప్టెంబర్ 06 (హైదరాబాద్ పల్స్ ప్రతినిధి):**
తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇంద్రాపార్క్ వద్ద నిర్వహించిన ధర్నాలో కుత్బుల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలను హనుమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్ష పార్టీల వైఫల్యాలను ప్రస్తావిస్తూ నినాదాలు చేశారు. ప్రజా సమస్యలపై బాధ్యత వహించాల్సిన కేసీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రయోజనాలను విస్మరించి రాజకీయాలు చేయడం సరికాదని విమర్శించారు.ధర్నాలో కొంపల్లి డివిజన్ అధ్యక్షుడు ఆదిరెడ్డి మోహన్‌రెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారం గోపాల్‌రెడ్డి, జిల్లా కార్మిక విభాగం అధ్యక్షుడు కందాడి సుదర్శన్‌రెడ్డి, జయబేరి గోపాల్‌రెడ్డి, అంజి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నర్సింహులపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**అధ్యక్షుడిగా సలుగు నాగన్న ఎన్నిక**


**పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: నాగన్న**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 06, నర్సింహులపేట:**
నర్సింహులపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆదివారం నర్సింహులపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా సలుగు నాగన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతన కమిటీలో గౌరవ అధ్యక్షుడిగా గడ్డి యాకన్న, సలహాదారుగా చౌదరపు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా నిమ్మల నరేష్, బత్తిని సతీష్, సహాయ కార్యదర్శిగా భూక్య రమేష్, ప్రధాన కార్యదర్శిగా చలమల్ల గణేష్, కోశాధికారిగా వెంకట్రాం నరసయ్య ఎన్నికయ్యారు.దాడుల నియంత్రణ కమిటీ సభ్యులుగా మందుల యాకూబ్, బేతమల్ల అశోక్, సాయి కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సలుగు నాగన్న మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. తనను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ క్లబ్ ఐక్యతను కాపాడుతూ పాత్రికేయుల సంక్షేమం కోసం పనిచేస్తానని పేర్కొన్నారు.

# దాండియా వేడుకలకు వీహెచ్‌పీ నిబంధనలు

**పాల్గొనేవారికి ఆధార్ తనిఖీ.. నుదుట బొట్టు ఉండాలని సూచన**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మహారాష్ట్ర, సెప్టెంబర్ 06:**
మహారాష్ట్రలో వచ్చే నెల జరగనున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే గర్బా, దాండియా కార్యక్రమాలకు విశ్వహిందూ పరిషత్ నిర్వాహకులకు పలు సూచనలు చేసింది.కార్యక్రమాల్లో పాల్గొనేవారి ఆధార్ కార్డులను తనిఖీ చేయాలని, నుదుటిపై బొట్టు ఉందో లేదో పరిశీలించాలని సూచించినట్లు సమాచారం. ఇతర మతాలకు చెందిన వారిని దాండియా కార్యక్రమాలకు దూరంగా ఉంచాలని వీహెచ్‌పీ నిర్ణయించినట్లు సంస్థ ప్రతినిధి శ్రీరాజ్ నాయర్ తెలిపారు.నవరాత్రి ఉత్సవాలు కేవలం పాటలు, నృత్యాలకే పరిమితం కాదని, హిందూ దేవతల ఆరాధనతో ముడిపడి ఉన్నందున వేడుకల సాంస్కృతిక స్వరూపాన్ని కాపాడేందుకు ఈ నిబంధనలు సూచించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నిర్ణయం ఏ వర్గానికి వ్యతిరేకంగా కాదని స్పష్టం చేశారు.

# రణరంగంలోకి కేసీఆర్.. లక్షలాది మందితో ప్రత్యక్ష ఉద్యమానికి సిద్ధం

**అసెంబ్లీ సమావేశాల తర్వాత లక్షలాది మంది రైతులతో ఆందోళనకు శ్రీకారం**

**కాళేశ్వరం, పాలమూరు ఎత్తిపోతల పథకాలపై ప్రభుత్వ వైఖరిని నిరసించనున్న బీఆర్ఎస్**



**హైదరాబాద్, సెప్టెంబర్ 06 (హైదరాబాద్ పల్స్ న్యూస్):** తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ప్రత్యక్ష ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని బీఆర్ఎస్ నిర్ణయించినట్లు ఆ పార్టీ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం పార్టీ అధినేత కేసీఆర్ స్వయంగా ఉద్యమానికి నాయకత్వం వహిస్తారని ఆయన వెల్లడించారు.కాళేశ్వరం ఎత్తిపోతల పథకం విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ లక్షలాది మంది రైతులతో ప్రత్యక్ష ఉద్యమం చేపట్టాలని నిర్ణయించినట్లు హరీశ్‌రావు తెలిపారు. అలాగే పాలమూరు ఎత్తిపోతల పథకం విషయంలోనూ ప్రత్యక్ష పోరాటానికి దిగాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.ఈ రెండు ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వ వైఖరిని, రైతుల ప్రయోజనాలకు జరుగుతున్న నష్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఉద్యమాన్ని విస్తృతంగా నిర్వహించాలని బీఆర్ఎస్ భావిస్తున్నట్లు హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో రైతులతో కలిసి ప్రత్యక్ష పోరాటం చేపట్టనున్నట్లు వెల్లడించారు.

# పాకిస్థాన్‌తో ఎప్పటికైనా ముప్పే.. అప్రమత్తత తప్పనిసరి

**అప్రమత్తత తప్పనిసరి..**

**ప్రతి సందర్భంలో సైనిక చర్య అవసరం లేదు.**

**మాజీ సీడీఎస్ అనిల్ చౌహాన్**

**సెప్టెంబర్ 06, హైదరాబాద్ పల్స్ న్యూస్, సెంట్రల్ డెస్క్:** పాకిస్థాన్ నుంచి భారత్‌కు భవిష్యత్తులోనూ భద్రతాపరమైన ముప్పు కొనసాగే అవకాశం ఉందని మాజీ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్ హెచ్చరించారు. ప్రస్తుతం తక్షణ సైనిక చర్య అవసరమైన పరిస్థితి లేకపోయినా, పాకిస్థాన్‌ను తేలికగా తీసుకోరాదని సూచించారు. దేశ భద్రత విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.పాకిస్థాన్, సౌదీ అరేబియా, టర్కియే మధ్య ఏర్పడిన ఒప్పందం నేపథ్యంలో ప్రాంతీయ వ్యూహాత్మక సమీకరణాలను భారత్ నిశితంగా గమనించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ పరిణామాలు భవిష్యత్తులో భద్రతా పరిస్థితులపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు.పాకిస్థాన్ విషయంలో ప్రతి సందర్భంలోనూ తక్షణ సైనిక ప్రతిస్పందన అవసరం ఉండకపోవచ్చని అనిల్ చౌహాన్ తెలిపారు. పరిస్థితులను అంచనా వేసి, అవసరానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. అదే సమయంలో రక్షణ వ్యవస్థ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.ప్రపంచ దేశాలను కేవలం మిత్ర దేశాలు, శత్రు దేశాలుగా విభజించి చూడటం ప్రస్తుత పరిస్థితుల్లో కష్టంగా మారుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. రక్షణ, ఆర్థిక, వాణిజ్య, సాంకేతిక రంగాల్లో దేశాల మధ్య సంబంధాలు భిన్నంగా ఉంటున్నాయని తెలిపారు. మారుతున్న అంతర్జాతీయ సమీకరణాలకు అనుగుణంగా భారత్ తన వ్యూహాలను రూపొందించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.



# వర్షాకాల సమావేశాలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యూహాలు

**ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ప్రతిపక్షం సిద్ధం.. ఎమ్మెల్యేలకు కేసీఆర్ దిశానిర్దేశం**

**హైదరాబాద్, సెప్టెంబర్ 06 (హైదరాబాద్ పల్స్ న్యూస్):** తెలంగాణ శాసనసభ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభం కానున్న నేపథ్యంలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ తమ వ్యూహాలకు పదును పెట్టాయి. సమావేశాల్లో ప్రభుత్వం పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉండగా.. భూసేకరణ, భూముల అంశాలు, భూ సమీకరణ తదితర విషయాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది.సమావేశాలు సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి



ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సూచించారు. సమావేశాల సమయంలో మంత్రులు, సభ్యులకు అవసరమైన సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని అధికారులను కోరారు.మరోవైపు ప్రభుత్వాన్ని వివిధ ప్రజా సమస్యలపై నిలదీసేందుకు బీఆర్ఎస్, బీజేపీ సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎర్రవల్లిలో బీఆర్ఎస్ శాసనసభా పక్ష సమావేశం నిర్వహించారు. పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు.శాసనసభ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహం, ప్రభుత్వ విధానాలపై స్పందించే తీరు, ప్రజా సమస్యలను సభలో ప్రస్తావించే అంశాలపై కేసీఆర్ నేతలకు దిశానిర్దేశం చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రజా సమస్యలను సమర్థవంతంగా లేవనెత్తడంతో పాటు పార్టీ శాసనసభా పక్షం ఐక్యంగా ముందుకు సాగాలని సూచించినట్లు సమాచారం.

# ఈశ్వర్ సాయి కేసులో కీలక పరిణామం

**డాన్సర్ మాధురి రాథోడ్ ఆత్మహత్యాయత్నం.. దర్యాప్తు వేగవంతం చేయాలని కుటుంబ సభ్యుల డిమాండ్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 06 (హైదరాబాద్ పల్స్ న్యూస్):** జానపద నృత్యకారిణి, సామాజిక మాధ్యమాల ప్రముఖురాలు మాధురి రాథోడ్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు వచ్చిన వార్తలు తెలంగాణలో చర్చనీయాంశంగా మారాయి. తనను వివాహం చేసుకుంటానని నమ్మించి మోసం చేశారంటూ తోటి నృత్యకారుడు ఈశ్వర్ సాయిపై ఆమె ఇటీవల నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.తన ఫిర్యాదుపై కేసు నమోదైనప్పటికీ తదుపరి చర్యలు ఆలస్యం అవుతున్నాయనే మనస్తాపంతో ఆమె ఈ నిర్ణయం తీసుకున్నట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇంట్లో ఆమె ఆత్మహత్యకు ప్రయత్నించగా కుటుంబ సభ్యులు గుర్తించి వెంటనే రక్షించినట్లు సమాచారం.మాధురి రాథోడ్ ఫిర్యాదు మేరకు ఈశ్వర్ సాయిపై మోసం, లైంగిక వేధింపులకు సంబంధించిన పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించినట్లు కథనంలో పేర్కొన్నారు. కేసుకు సంబంధించిన వీడియోలు గతంలో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయినట్లు సమాచారం.ఇదిలా ఉండగా, ఈశ్వర్ సాయి ప్రస్తుతం అందుబాటులో లేరని, ముందస్తు బెయిల్ కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు సమాచారం. అయితే ఈ అంశాలపై అధికారికంగా



పూర్తి వివరాలు వెల్లడికావాల్సి ఉంది.కేసు దర్యాప్తును వేగవంతం చేసి న్యాయం చేయాలని మాధురి కుటుంబ సభ్యులు కోరుతున్నారు. పోలీసులు మాత్రం కేసును అన్ని కోణాల్లో పరిశీలిస్తున్నట్లు సమాచారం.

# వార్డు మెంబర్ కూడా కాని... తిరుపతి రెడ్డికి రూ. 40 కోట్లతో భద్రత అవసరమా..?

**కేసీఆర్ భద్రతపై ప్రశ్నించే ముందు దీనికి సమాధానం చెప్పాలి**

**రేవంత్ రెడ్డిని ప్రశ్నించిన హరీశ్‌రావు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 06 (హైదరాబాద్ పల్స్ న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భద్రత విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలను బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు తప్పుబట్టారు. కేసీఆర్ భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతున్న ప్రభుత్వం.. తిరుపతి రెడ్డికి కల్పిస్తున్న భద్రత, దానికి అయ్యే ఖర్చుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కేసీఆర్‌తో బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. తిరుపతి రెడ్డికి నలుగురు భద్రతా సిబ్బందిని కేటాయించి, భద్రత కోసం రూ.40 కోట్లు ఖర్చు చేస్తున్నారంటూ ఆయన ఆరోపించారు. ఈ అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.కేసీఆర్ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును కూడా హరీశ్‌రావు విమర్శించారు. గతంలో పలువురు ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులు సభలో అవమానకర పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రజల్లోకి వెళ్లి రాజకీయంగా పోరాడిన సందర్భాలను ఆయన ప్రస్తావించారు. కేసీఆర్ విషయంలోనూ ప్రజాక్షేత్రంలోనే సమాధానం చెబుతామని అన్నారు.

**రేవంత్ వ్యాఖ్యలను ఖండించిన హరీశ్‌రావు**

కేసీఆర్ మరణాన్ని కోరుకునే విధంగా ముఖ్యమంత్రి మాట్లాడటం సరికాదని హరీశ్‌రావు విమర్శించారు. ఇలాంటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అసెంబ్లీలో చర్చలకు బీఆర్ఎస్ తగిన విధంగా సమాధానం ఇస్తుందని స్పష్టం చేశారు.

**ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి**

ఇందిరా పార్క్ వద్ద వివిధ వర్గాలు చేస్తున్న ఆందోళనలను ప్రభుత్వం పట్టించుకోవాలని



హరీశ్‌రావు సూచించారు. ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, వీఆర్ఏలు, ప్రభుత్వ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం నిరసనలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వాటిపై దృష్టి సారించకుండా రాజకీయ అంశాలతో ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేయవద్దని అన్నారు.రాబోయే ఎన్నికల్లో ప్రజలు ప్రభుత్వానికి తగిన సమాధానం చెప్పేందుకు ఎదురుచూస్తున్నారని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు.

# రెండేళ్ల తర్వాత మేమే వస్తాం

**టీచర్ల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైంది.**

**అధికారంలోకి వస్తే విద్యా రంగానికి అధిక ప్రాధాన్యం.**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు.**

**హైదరాబాద్, సెప్టెంబర్ 06 (హైదరాబాద్ పల్స్ న్యూస్):** టీచర్ల సమస్యల పరిష్కారానికి మరో రెండేళ్ల సమయం కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు విమర్శించారు. ఇప్పటికే మూడేళ్ల పాలన పూర్తయిందని, ఇంకా రెండేళ్ల సమయం కోరడం ఏమిటని ప్రశ్నించారు. మరో రెండేళ్ల తర్వాత బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం మీడియాతో మాట్లాడిన రాంచందర్‌రావు.. విద్యా వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేస్తామని తెలిపారు. బడ్జెట్ కేటాయింపులు పెంచడంతో పాటు టీచింగ్ విభాగంలోని ఖాళీలను భర్తీ చేస్తామని, పరిశోధనకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు.

**ఓటర్ల జాబితాపై ఆరోపణలు**

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ఉద్దేశపూర్వకంగా బీజేపీ ఓట్లను తొలగించేందుకు ఉపయోగిస్తున్నారంటూ రాంచందర్‌రావు ఆరోపించారు. సికింద్రాబాద్ పార్లమెంట్



నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో ఓట్లు తగ్గాయని పేర్కొంటూ, దీనిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.బూత్ స్థాయి అధికారులు తమ విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. రాజకీయ ఒత్తిళ్లకు లోనుకావద్దని కోరారు.

**విద్యా రంగంపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన రాంచందర్‌రావు**

రిటైర్డ్ టీచర్లకు పెన్షన్లు సకాలంలో అందడం లేదని, పనిచేస్తున్న ఉపాధ్యాయులకు జీతాలు, పదోన్నతుల విషయంలో సమస్యలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు

విద్యా రంగానికి బడ్జెట్‌లో తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం వసతులు, పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు

**ప్రభుత్వంపై శ్వేతపత్రం విడుదల చేయాలి**

రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, కల్పించిన ఉద్యోగాలు, దావోస్ పర్యటనల ద్వారా సాధించిన ఫలితాలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. రైతులు, ఉద్యోగులు, విద్యుత్ ఉద్యోగులు, విద్యార్థులు వివిధ సమస్యలపై ఆందోళనలు చేస్తున్నారని పేర్కొన్నారు..రాబోయే రోజుల్లో బీజేపీ విద్యార్థులు, ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వస్తే విద్యా వ్యవస్థను బలోపేతం చేసి, ఖాళీలను భర్తీ చేసి, విద్యా రంగానికి అధిక బడ్జెట్ కేటాయిస్తామని రాంచందర్‌రావు పేర్కొన్నారు.

## టెక్నాలజీ పెరిగే కొద్దీ తగ్గుతున్న మాటలు..

# ఒంటరితనం ముప్పు పెరుగుతోందా?

**సెప్టెంబర్ 06, హైదరాబాద్ పల్స్ న్యూస్:** సాంకేతిక పరిజ్ఞానం మనిషి జీవితాన్ని సులభతరం చేస్తున్నప్పటికీ, అదే సమయంలో మనుషుల మధ్య ప్రత్యక్ష సంభాషణను తగ్గిస్తున్నట్లు ఓ అమెరికా పరిశోధనలో వెల్లడైనట్లు సమాచారం. రోజువారీ పనుల్లో ఇతరులతో మాట్లాడాల్సిన అవసరం తగ్గడంతో వ్యక్తులు మాట్లాడే పదాల సంఖ్య కూడా క్రమంగా తగ్గుతున్నట్లు పరిశోధన పేర్కొంటోంది.పరిశోధన ప్రకారం 2005లో ఒక వ్యక్తి రోజుకు సగటున సుమారు 16 వేల పదాలు మాట్లాడేవారని అంచనా. 2019 నాటికి ఈ సంఖ్య సుమారు 12,700 పదాలకు తగ్గినట్లు పేర్కొంది. అంటే రోజువారీ సంభాషణలో సుమారు 3,300 పదాల మేర తగ్గుదల నమోదైనట్లు పరిశోధనలో వెల్లడైంది.



**మాటల అవసరాన్ని తగ్గిస్తున్న సాంకేతికత**

గతంలో దారి తెలుసుకోవాలంటే ఇతరులను అడగాల్సి వచ్చేది. ఇప్పుడు మార్గదర్శక అనువర్తనాల ద్వారా ఎవరినీ సంప్రదించకుండానే గమ్యస్థానానికి చేరుకోవచ్చు. దుకాణాల్లోనూ స్వయంచాలక చెల్లింపు కేంద్రాలు అందుబాటులోకి రావడంతో సిబ్బందితో మాట్లాడే అవసరం తగ్గింది.అలాగే ఫోన్‌లో మాట్లాడటం, నేరుగా కలుసుకుని విషయాలు చెప్పుకోవడం కంటే సందేశాలు, సామాజిక మాధ్యమాలు, వివిధ అనువర్తనాల ద్వారా సమాచారాన్ని పంచుకోవడం పెరిగింది. దీంతో ప్రత్యక్ష సంభాషణకు కేటాయించే సమయం తగ్గుతున్నట్లు పరిశోధన సూచిస్తోంది.

**కుటుంబాల్లోనూ తగ్గుతున్న ప్రత్యక్ష సంభాషణ**

ఒకే ఇంట్లో ఉంటున్న కుటుంబ సభ్యులు కూడా తమ తమ పరికరాల్లో ఎక్కువ సమయం గడపడం, అవసరమైన విషయాలను సైతం సందేశాల ద్వారా చెప్పుకోవడం వంటి పరిస్థితులు పెరుగుతున్నాయి. దీంతో ఒకే చోట ఉన్నప్పటికీ పరస్పరం మాట్లాడుకునే సమయం తగ్గుతోంది.ఇతరులతో మాట్లాడటం, ఆలోచనలు పంచుకోవడం, భావాలను వ్యక్తపరచడం మనిషి సామాజిక జీవితంలో కీలకమైన అంశాలని నిపుణులు చెబుతున్నారు. ప్రత్యక్ష సంభాషణ క్రమంగా తగ్గితే కొంతమందిలో ఒంటరితనం పెరిగే అవకాశం ఉందని సూచిస్తున్నారు.సాంకేతికతను పూర్తిగా దూరం చేయడం సాధ్యం కాకపోయినా, దాని వినియోగంతో పాటు కుటుంబ సభ్యులతో మాట్లాడటం, స్నేహితులను నేరుగా కలవడం, చుట్టుపక్కల వారితో మమేకం కావడం వంటి సామాజిక అలవాట్లకు ప్రాధాన్యం ఇవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు. సాంకేతికత మనిషి జీవితాన్ని సులభతరం చేయాలి కానీ మానవ సంబంధాలకు ప్రత్యామ్నాయంగా మారకూడదనే విషయాన్ని ఈ పరిశోధన గుర్తుచేస్తోంది.

# గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**1.41 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణం**

**ఆలేరు నియోజకవర్గంలోని సుమారు 58 వేల ఎకరాలకు సాగునీరు**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ, సంకల్పంతో ప్రాజెక్టు నిర్మాణ పనులు**

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**





**హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో గంధమల్ల రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదివారం భూమి పూజ నిర్వహించారు. భూమి పూజతో రిజర్వాయర్ నిర్మాణ పనులు అధికారికంగా ప్రారంభం కానున్నాయి. గంధమల్ల రిజర్వాయర్ పూర్తయితే ఆలేరు నియోజకవర్గంతో పాటు పరిసర మండలాలు సస్యశ్యామలం కానున్నాయి. గంధమల్ల ప్రాజెక్టు ద్వారా ఆలేరు నియోజకవర్గంలోని సుమారు 58 వేల ఎకరాలకు సాగునీరు అందనుండగా, 1.41 టీఎంసీల సామర్థ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్మించనుంది. రిజర్వాయర్ అందుబాటులోకి వస్తే రైతులకు సాగునీటి భరోసా కలగడంతో పాటు వ్యవసాయ అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది.గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిర్మలాపురం వద్ద శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నిరంతర కృషితో గంధమల్ల ప్రాజెక్టు నిర్మాణ పనులు ముందుకు సాగుతున్నాయి.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. గంధమల్ల ప్రాజెక్టు నిర్మాణం ఆలేరు నియోజకవర్గ రైతుల చిరకాల స్వప్నం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ, సంకల్పంతో ప్రాజెక్టు నిర్మాణ పనులు ముందుకు సాగుతున్నాయి. గంధమల్ల రిజర్వాయర్ పూర్తయితే ఆలేరు నియోజకవర్గంలోని సుమారు 58 వేల ఎకరాలకు సాగునీరు అందడంతో వేలాది మంది రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది.రైతులకు సాగునీటి భరోసా కల్పించి, వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం. నిర్వాసిత రైతులకు న్యాయమైన పరిహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. మిగిలిన భూములకు కూడా త్వరితగతిన పరిహారం అందేలా కృషి చేస్తాను. గంధమల్ల ప్రాజెక్టును నిర్ణీత సమయంలో పూర్తి చేసి ఆలేరు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే మా లక్ష్యం" అని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన భూసర్వేను అధికార యంత్రాంగం యుద్ధప్రాతిపదికన పూర్తి చేసింది. రిజర్వాయర్ నిర్మాణానికి సుమారు 1,000 ఎకరాల భూమిని సేకరించారు. గంధమల్ల, వీరారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన సుమారు 2,000 మంది రైతులు నిర్వాసితులు అవుతున్నారు.నిర్వాసిత రైతులకు పరిహారం చెల్లింపులో భాగంగా మొదటి విడతలో కట్ట నిర్మాణానికి సంబంధించిన 112 ఎకరాలకు రూ.27 కోట్ల పరిహారం ప్రభుత్వం అందించింది. రెండో విడతలో జలాశయంలో భూములు కోల్పోతున్న 352 ఎకరాలకు రూ.88.84 కోట్ల పరిహారాన్ని ఇటీవల అందజేశారు. మిగిలిన భూములకు పరిహారం చెల్లించేందుకు అవసరమైన ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి పంపించారు.గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం పూర్తయితే ఆలేరు ప్రాంతంలో సాగునీటి లభ్యత గణనీయంగా పెరిగి రైతుల జీవనోపాధికి, వ్యవసాయ రంగ అభివృద్ధికి మరింత బలం చేకూరనుంది అని తెలిపారు

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందిరమ్మ పథకం లబ్ధిదారు తిప్పారం లావణ్య బ్రహ్మచారి నూతన గృహంలో నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశం నిర్వహించారు. అనంతరం లబ్ధిదారులను శాలువాతో సత్కరించి, నూతన గృహంలో అడుగుపెట్టిన సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తూ, సొంతింటి నిర్మాణానికి అండగా నిలుస్తోందని తెలిపారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందిస్తూ ఇళ్ల నిర్మాణం పూర్తయ్యేలా ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, పేద కుటుంబాలు ఆత్మగౌరవంతో సొంతింటిలో జీవించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. నిర్మాణ పనుల్లో ఎదురయ్యే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.ఇందిరమ్మ ఇల్లు పూర్తిచేసుకుని గృహప్రవేశం చేసుకున్న లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియడం సంతోషంగా ఉందని, ఇదే విధంగా ప్రతి గ్రామంలో అర్హులైన లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణం పూర్తయ్యేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.



# ఏసీ ఫౌల్ట్రీఫాం అత్యంత లాభదాయకం

### ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్

**హైదరాబాద్ పల్స్, సెప్టెంబర్ 06, నర్సింహులపేట:** ఏసీ ఫౌల్ట్రీఫాం అత్యంత లాభదాయకమని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని వంతడుపుల గ్రామంలో మాజీ సర్పంచ్, సీనియర్ నాయకుడు ఎలిశాల యాకయ్య తన మామిడి తోటలో నూతన ఏసి ఫౌల్ట్రీఫాంను ప్రారంభించారు. అనంతరం ఫౌల్ట్రీఫాం ఏర్పాటు విధానం, పెట్టుబడి సామర్థ్యంపై యాకయ్యను అడిగి తెలుసుకుని అభినందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొబ్బ సోమిరెడ్డి, మాజీ అధ్యక్షుడు జినుకల రమేష్, రాజశేఖర్, దస్రు నాయక్, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది : ఎస్సై బానోత్ వెంకన్న

**నర్సింహులపేట, సెప్టెంబర్ 06 (హైదరాబాద్ పల్స్ న్యూస్):** అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని ఎస్సై బానోత్ వెంకన్న అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతనను అలవర్చుకోవాలని సూచించారు. శ్రీకృష్ణాష్టమి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన యాదవ సంఘం నిర్వాహకులను అభినందించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాసా యాకయ్య, డోర్నకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రేఖ అనిల్, రేఖ ఐలయ్య, ఉప్పలయ్య, బారి రమేష్, గ్రామ కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్ యాదవ్, బీజేపీ మండల అధ్యక్షుడు సురబోయిన సతీష్‌తో పాటు పలువురు యాదవ సంఘం నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# అసమానతలను లేని సమాజాన్ని నిర్మిద్దాం

### అబ్రహం మాదిగ






**హైదరాబాద్ పల్స్ న్యూస్, సెప్టెంబర్ 06, జహీరాబాద్ :** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఈరోజు జహీరాబాద్ నియోజకవర్గం లోని మండలాల ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక సమావేశం ఎన్ కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసుకోవడం జరిగింది.. సమాజంలో ఎలాంటి వివక్షత లేకుండా అన్ని సామాజిక వర్గాల సమస్యల పరిష్కారానికి వ్యక్తులను ఉద్యమ శక్తులుగా మలచాల్సిన అవసరం ఉందని ఎమ్మెస్పీ మాజీ జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్, అనుబంధ విభాగాల పునర్నిర్మాణంలో భాగంగా మొగుడంపల్లి అధ్యక్షులుగా నిర్మల్ మాదిగ, జహీరాబాద్ మండలం అధ్యక్షులుగా విజయ్ అమల్ మాదిగ ,ఝరాసంగం మండల అధ్యక్షులుగా మైకల్ రాజు మాదిగ, కోహిర్ మండల అధ్యక్షులుగా దయానంద్ మాదిగ లను నియమించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సారథ్యంలో అన్ని విభాగాల సంస్థాగత నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో జైరాజ్ మాదిగ మాజీ ఉపాధ్యక్షులు,పద్మారావు మాదిగ మాజీ సహాయ కార్యదర్శి,సుదర్శన్,మధు, బన్నీ, కిరణ్ చింటూ, ఎరపుల తరుణ్ ,శరణప్ప,బి.సుమన్,సుకుమార్, దిలీప్,జీవన్,కిషోర్, భరత్, ప్రకాష్, మనోజ్, నాని,నర్సిశీములు, రవికుమార్,సందీప్, చంటి, రఘు,రాజు, నరేష్.అఖిల్, ప్రసన్న,వినయ్, పాల్,సునీల్,నోహ,సంగన్న, లడ్డు, సందీప్, శాంత్ లు పాల్గొన్నారు.